
ప్రేమలో
మనం
బి. గీతిక

# ప్రేమలో మనం

బి. గీతిక

# PREMALOMANAM

written by **B. Geetika**

**e-mail** : b.geetika@ymail.com
**Blog** : http : //premalo-manam.blogspot.in

First Edition : 2013

No. of Copies : 1000

© B. Geetika

Price : 80/-

Cover Design : Ch. Pavan Kumar (M.F.A.)

**For Copies** :

**1.** Phone : 99080 63266
**2.** Visalaandhra Publishing House,
Giriprasad Bhavan,
Bandlaguda, Nogole,
G.S.I (Post), Hyderabad - 68.
**3.** Visalaandhra All Branches.

Printed at :

**Sai Teja Printers**
Main Road, NARSAPUR-534 275.
Cell : 9247347626, 93466 33812

# కృతజ్ఞతలు


మన బంధాల్లోని ఈ ప్రేమ భావాల్ని ఫన్‌డేలో 'ప్రేమ కాలమ్'గా ప్రచురించిన సాక్షి దినపత్రిక సంపాదకులకి..;

మిగిలిన కవితల్ని ప్రచురించిన చతుర మాసపత్రిక, ఆంధ్రభూమి దిన, వార, మాస పత్రికలవారికి..;

ఎప్పటికప్పుడు ప్రేమ శీర్షికపై పాఠకుల ప్రతిస్పందనల్ని చెప్తూ, నన్ను ప్రోత్సహించిన పూడూరి రాజిరెడ్డి గారికి..;

'ప్రేమలో మనం' పుస్తకానికి అడగగానే అందంగా ముఖచిత్రాన్ని వేసి ఇచ్చిన పవన్ కుమార్‌కి..;

ప్రేమ శీర్షికని ప్రతీవారం చదివి, "ఉత్తరాలు వ్రాయడం మర్చిపోయిన మాతో ఉత్తరం వ్రాయించారు.." అంటూ ఈ రోజుల్లోనూ తమ అభిమానాన్ని ఉత్తరాల ద్వారా తెలియజేసిన ప్రతీ పాఠకులకీ..;

ఈ మెయిల్స్ ద్వారా, ఎస్.ఎమ్.ఎస్‌ల ద్వారా అభిప్రాయాల్ని తెలిపిన చదువరులకీ..

అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు..

***గీతిక***

# నా మాట

## ప్రేమలో మనం..

అని ఎందుకు అన్నానంటే ప్రతి మనిషి కూడా ఎప్పుడూ ఎవరో ఒకరి ప్రేమలో ఉండక తప్పదు.

చిన్నప్పుడు తల్లిదండ్రుల ప్రేమ..

కౌమారంలో స్నేహితుల ప్రేమ..

యవ్వనంలో చెలి/చెలికాని ప్రేమ..

మధ్యవయసులో భార్య/భర్త ప్రేమ..

ముసలి వయసులో కుటుంబసభ్యుల ప్రేమ..

ఇలా ఎవరో ఒకరి ప్రేమలో ఉండక తప్పదు.

ఎవరో ఒకరి ప్రేమలో మనం ఎప్పుడూ ఉంటున్నామంటే ప్రేమలో మనం ఉన్నట్లే. అందుకే 'ప్రేమలో మనం' అన్నాను.

గాలీ, నీరు, ఆహారంలా.. నిత్యావసరమైన ఈ ప్రేమ నాగరిక ప్రపంచంలో వాటన్నిటిలానే కలుషితమైపోతోంది. అలాంటి కలుషితమైన ప్రేమని చూస్తుంటే.. అంతరంగంలో ఏదో జ్వలన.

అదంతా ప్రేమకాదు అని బలంగా అనిపిస్తుంటే; ప్రేమంటే ఏంటో నాకు తెలిసినది చెప్పాలనే తపన.

అందుకు పునాదిగా అందర్నీ, అందరిలోని ప్రేమనీ పరిశీలించడం మొదలుపెట్టాను. కానీ ఆ పరిశీలనలో కనిపించిన ఎన్నో భావోద్వేగాల్నీ అక్షరీకరించడంలో మొదటి అడుగు ఏ వైపునుంచి వేయాలన్న సంశయం..!

ఎందుకంటే ఏ ఒక్కరివైపు నుంచో, ఒక కోణంలోంచో వ్రాసినది ఏదైనా అది ఎప్పటికీ సమగ్రం కాదు.

ప్రేమకి ఆడ, మగ.. అనే భేదం లేదు. అందుకే రెండువైపుల నుంచీ ప్రతి భావననీ గమనిస్తూ, లోతులకు వెళ్ళిన కొద్దీ ప్రేమకి కొత్త అర్థాన్ని నేర్పింది.. నా చుట్టూ ఉన్న అద్భుతమైన ప్రకృతి.

వ్యక్తి ప్రేమకోసం మొదలుపెట్టిన నా అన్వేషణలో ఆఖరి మజిలీగా.. ఒక వాస్తవం బోధపడింది..! అదే విశ్వవ్యాప్తమైన ప్రేమ..!!

నా లోలోపల్లో.. ఎన్నో ప్రశ్నల్తో, ఆలోచనల్తో రగిలిరగిలీ సమాధానపడిన అంశాలూ, అంతర్మధనాలూ అన్నీ చివరికి ఈ ప్రేమ భాగాలుగా అక్షరాలై కాగితం మీద కొచ్చాయి. ఆ అక్షరాలే సాక్షి ఫన్‌డేలో ది.28-9-2008 నుండి ది.23-8-2009 వరకూ ప్రేమ శీర్షికగా వారంవారం ప్రచురితమయ్యాయి.

ఆ శీర్షికనే ఇప్పుడు "ప్రేమలో మనం"గా **నా మొదటి పుస్తకరూపంలో** మీ ముందుకు తెస్తున్నాను. వారంవారం వ్రాసిన ఈ భావాలన్నీ ప్రేమ అనే అంశం చుట్టూ పరిభ్రమించేవి కాబట్టి ఒక్కొక్క భాగాన్నీ లోతుగా చూడమని మనవి. వాటితో పాటూ ఆహ్లాదకరంగా ఉన్నప్పుడో, అభావంగా ఉన్నప్పుడో, వ్యక్తీకరించుకున్న కవితల్ని కొన్నింటిని ఈ పుస్తకంలో చేర్చాను.

బంధాల్లో తెలిసీ తెలియకుండా మన ప్రవర్తనతో మనం పోగొట్టుకునే ప్రేమని చాలావరకూ ఈ 'ప్రేమలో మనం'లో స్పృశించగలిగానని భావిస్తున్నాను.

రసాస్వాదన కలిగిన పాఠకులందరూ నా ఈ ప్రేమలోతుని అవగాహన చేసుకుంటారని ఆశిస్తూ..

**బి. గీతిక**

## విషయ సూచిక


| క్రమ సంఖ్య | | పేజి నెం. |
|---|---|---|
| 1 | నిజంగా అతన్ని ప్రేమిస్తున్నామా.. | 11 |
| 2 | ప్రేమంటే.. | 12 |
| 3 | ప్రేమించాలా.. | 13 |
| 4 | ఎలా ప్రేమించాలి..? | 14 |
| 5 | నీ తలపే ప్రేమా..? | 15 |
| 6 | ప్రేమ మొలక | 16 |
| 7 | తొలిచూపే ప్రేమా..? | 18 |
| 8 | నీకూ నాకూ మధ్య | 19 |
| 9 | ప్రేమలో నువ్వూ, నేను | 20 |
| 10 | అందం | 21 |
| 11 | మరో నేను | 22 |
| 12 | వర్ణం | 24 |
| 13 | వీడ్కోలింత భారమా..? | 26 |
| 14 | ప్రేమా.. ప్రేమించకే.. | 28 |
| 15 | విరహమంటే.. | 29 |
| 16 | ప్రేమ పయనం | 31 |
| 17 | ఏకాంతం కావాలి..! | 33 |
| 18 | నిన్నటంత ప్రేమ | 35 |
| 19 | ప్రేమ అక్షయ పాత్రా..? | 37 |
| 20 | ప్రేమ భాష | 39 |
| 21 | ప్రేమ మోసం చేస్తుందా..? | 41 |
| 22 | ఇవ్వడమా..? తీసుకోవడమా..? | 43 |
| 23 | సున్నితత్వం | 45 |
| 24 | ప్రేమ ఒక భావమా..? | 47 |
| 25 | మాటే మంత్రమా..? | 49 |
| 26 | ప్రేమతో.. | 51 |
| 27 | తను ప్రేమించి ఉండకూడదా..? | 53 |
| 28 | ప్రేమని వెతకాలా..? | 55 |
| 29 | ప్రేమ కలలు | 56 |

| | | |
|---|---|---|
| 30 | ప్రేమలో కోరిక ఉంటుందా..? | 57 |
| 31 | విజాతి ప్రేమ | 59 |
| 32 | ప్రేమేనా..? | 60 |
| 33 | ఎప్పటికీ ప్రేమించాలా..? | 62 |
| 34 | అతనూ, నేను | 63 |
| 35 | అందమైన ప్రేమ | 65 |
| 36 | నీ ప్రేమ, నా ప్రేమ | 67 |
| 37 | ప్రేమెక్కడుంటుంది..? | 68 |
| 38 | ప్రకృతి – ప్రేమ | 69 |
| 39 | ప్రేమ విలువ | 70 |
| 40 | ప్రేమించడం నేర్చుకోవాలా..? | 71 |
| 41 | ప్రేమ ఏం కోరుకుంటుంది..? | 72 |
| 42 | ప్రేమించడం కష్టమా..? | 73 |
| 43 | ప్రేమకి అటు ఇటు | 74 |
| 44 | ప్రేమకు స్వేచ్ఛ | 75 |
| 45 | ప్రేమ స్పర్థ | 77 |
| 46 | లోతైన ప్రేమ | 78 |
| 47 | ఒక ప్రేమ పుట్టినరోజు | 79 |
| 48 | మళ్ళీ చివురించాలని.. | 81 |
| 49 | శుష్క నవ్వులు | 83 |
| 50 | ఓ రహస్యం చెప్పాలని.. | 85 |
| 51 | అనాథ | 88 |
| 52 | జీవిత సత్యం | 90 |
| 53 | రాలు పూలు | 91 |
| 54 | ఓ కంటి చినుకు | 93 |
| 55 | ప్రత్యర్థి | 94 |
| 56 | జీవ గమనం | 95 |
| 57 | మ్రాను మనోగతం | 97 |
| 58 | జీవన చక్రం | 99 |
| 59 | చెదిరిన స్వప్నం | 101 |
| 60 | గురుతులు మిగిలిపోయాయి | 102 |

# 1. నిజంగా అతన్ని ప్రేమిస్తున్నామా...

అతన్నెంతగానో ఇష్టపడతామా... చివరికి కళ్ళల్లో పెట్టి చూసుకున్న అమ్మానాన్నల్ని కూడా లెక్కచెయ్యం. కేవలం అతనికోసం.. అనురాగం కురిపించే అతని సాన్నిహిత్యం కోసం ప్రపంచంతో సహా అన్నీ వదిలేస్తాం.

చల్లని చూపుతో హత్తుకుని, జీవితాంతం తోడుంటానని ప్రేమతో ఇచ్చే భరోసాకోసం ఎన్నాళ్ళైనా ఎదురు చూడాలనుకుంటాం. అతని సాహచర్యంలో ఒక్కరోజు బతికి మరణించినా చాలనుకుంటాం. అతని అడుగులో అడుగేస్తూ అతని నవ్వులో నవ్వు కలపాలనుకుంటాం.

కానీ అదేమిటో.. అతను వచ్చీ రాగానే అయిన అరగంట ఆలస్యం గురించో, నిన్నటిరోజు ప్రాముఖ్యం మర్చిపోయాడనో, మొన్న ఫోను చేయలేదనో బుంగమూతి పెట్టి సాధిస్తాం.

కలసి ఉన్న ఈ కొద్ది నిమిషాల్లో కలబోసుకోవలసిన అనుభూతుల్నీ, పంచుకోవాల్సిన భావాల్నీ వదిలేసి అనవసర వాదనలు చేస్తాం. నిద్ర పట్టక ఆకాశానికి కళ్ళాన్చి అతని గురించి గుసగుసలు పోయిన సంగతిని మర్చిపోతాం.

“మొన్న- వానొచ్చి వెలిసిపోయాక చమక్కుమన్న హరివిల్లుని చూడగానే నువ్వు గుర్తొచ్చావ్..” అని చెప్పి సుతారంగా అతని చెంప తట్టాలనుకున్న మన చిన్ని కోరికనీ మర్చిపోతాం.

ప్రేమనే కాదు, అన్ని భావాల్నీ మర్చిపోతాం. ఎదురుగా ఉన్న అతనికంటే గడిచిపోయిన పొరపాట్లే ముఖ్యం మనకి.

మరి.. మనం నిజంగా అతన్ని ప్రేమిస్తున్నామా...?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2278**

* * *